<u>**INTERACTION SESSION**</u>

'SAHELI – Girls Club' is organised interactive session with Smt.Sadineni Yamini recipient of"UNO PIECE CONNECT" and "UNO LOGO SCARF".ON 06/.7/2017 IN Rose Hall. She was interacting with the students about piece,HAM Radio,Skill development.

**Audience**: All the Girls students & Lady Staff (T&NT) of the Institute.










సాక్షి, 7/7/2017

# తోటి వారికి సహాయం చేయాలి



మాట్లాడుతున్న సాదినేని యామిని

మైలవరం: తోటి వారికి సహాయం చేయడంలోనే అసలైన ఆనందం ఉంటుందని ఐక్యరాజ్య సమితి అవార్డు గ్రహీత సాదినేని యామిని తెలిపారు. గురువారం దక్షిణ భారతదేశ ప్రభుత్వేతర సేవా సంస్థల ట్రస్టు కార్యాలయాన్ని ప్రారంభించారు. మానవ సేవే మాధవ సేవ అన్న నానుడితో ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయపడాలన్నారు. కార్యక్రమంలో ట్రస్టు జాతీయ ప్రధాన కార్యదర్శి బి.దాసు, జిల్లా అధ్యక్షుడు జమలయ్య, బీసీ సంఘం నాయకులు ఎం.జయరామ్, మైనార్టీ నాయకుడు షేక్ కరీమ్, సమాజ సేవకులు సీహెచ్. విజయకుమార్, కె.నాగరాజు, జి.జమలయ్య, రమాదేవి, అనూరాధ, జోజిబాబు, భవాని శంకర్ పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎస్ఎస్‌కే స్కూల్లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

## హామ్ రేడియోతో బహుళ ప్రయోజనాలు

మైలవరం: హామ్ రేడియోతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ఐక్యరాజ్య సమితి అవార్డు గ్రహీత సాదినేని యామిని తెలిపారు. గురువారం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సహేలీ ది. గర్ల్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతూ వైర్‌లెస్ కమ్యూనికేషన్ పై ఉన్న ఆసక్తితో హైదరాబాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్మర్ రేడియోలో శిక్షణ పొంది అనంతరం అమెరికా విశ్వవిద్యాలయం నుంచి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కోర్సును పూర్తి చేసి బంగారు పతకం సాధించానన్నారు. దేశ విదేశాలలో విపత్తు సమయంలో ఆయా దేశాలు ప్రభుత్వాలకు చేసిన సేవలకు గాను లింకాబుక్‌లో చోటు దక్కిందన్నారు. రాబోవు రోజులలో పరిశ్రమలుకు ఉపయోగమైన సాంకేతిక అంశాల్లో నైపుణ్యం పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో లకిరెడ్డి రాణి, సహేలీ కన్వీనర్ డాక్టర్ ఉమావాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

LAKIREDDY BALIREDDY COLLEGE OF ENGG. ★ LIBRARY

ఈనాడు

## సాంకేతిక అంశాలపై పట్టు సాధించాలి



మైలవరం ఇంజినీరింగ్ కళాశాలలో మాట్లాడుతున్న యామిని

మైలవరం, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక అంశాలపై నైపుణ్యాన్ని పెంచుకోవాలని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ బోర్డు అధ్యక్షురాలు సాదినేని యామిని సూచించారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సహేలి బాలికల క్లబ్ ఆధ్వర్యంలో, దక్షిణ భారత స్వచ్ఛంద సంస్థల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐరాస రూపొందించిన 10 సూత్రాలను దేశ వ్యాప్తంగా అమలు చేయటంలో భాగంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల యాజమాన్య సభ్యురాలు లకిరెడ్డి రాణి మాట్లాడుతూ చిన్న వయసులోనే యామిని చాలా విజయాలను సాధించారని తెలిపారు. ఆమె స్ఫూర్తితో విద్యార్థినులు ప్రతిభ చాటాలని పేర్కొ

ఆంధ్రభూమి

అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎల్‌బీఆర్‌సీఈలో మహిళా సాధికారతపై సదస్సు

మైలవరం, జూలై 6 (ఇఎన్ఎస్): స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో షహేలీ గరల్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా సాధికారతపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత, ప్రముఖ పారిశ్రామికవేత్త సాదినేని యామిని మాట్లాడుతూ సాంకేతిక విద్యనభ్యసించే విద్యార్థినులు తమకు నచ్చిన పాఠ్యాంశాలను ఎంచుకుని ప్రయోగాలపై దృష్టిసారించి పరిశ్రమలకు ఉపయుక్తమైన ఆధునిక, సాంకేతిక అంశాలపై పూర్తి పట్టు సాధించాలన్నారు. విద్యార్థినులు మంచి ఇంజనీర్లుగా తయారై తల్లిదండ్రులకు, కళాశాలకు, దేశానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని కోరారు. అనంతరం సాదినేని యామినిని కళాశాల యాజమాన్య సభ్యురాలైన లకిరెడ్డి రాణి శాలువా, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇఇఇ విభాగాధిపతి డా.ఎమ్.ఉమావాణి, అధ్యాపకురాలు డి.పావని, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.